

''ఇది ఆడోళ్ళ సంవత్సరవంటరో. ఎ
కొట్టకురి. ఓలమ్మో. సంపేత్తాన్నా
సచ్చినోడు'' అరిచి ఏడుస్తూంది మల్లి. గ
గుబీమని దాని వీపుమీద గుద్దుకున్నాడు అ
గాడు.

ఇది రోజూ మాకు మామ్మూలు విషయః
అయినా మా పడమటి కిటికీ తెరచి అ
పాకవైపు చూశాను. ఆ దృశ్యం చూస్తూం
నాకు ఇంట్లో నిలవ బుద్ధికావటంలేదు. అ
గాణ్ణి చంపెయ్యాలనిపిస్తూంది. పోలీసుస్టే
నుకు అప్పగిస్తేనో అనిపించింది.

ప్చ్. లాభంలేదు. చాలాసార్లు భార్య
స్పృహలేకుండా కొట్టి స్టేషన్లో ఉన్నా
అప్పిగాడు. వాడు మొండిదేరిపోయాడు.

మా ఇంటి పడమటి దిక్కంతో రమణీ
యంగా ఉంటుంది. పచ్చని చెట్లుతో కొండలూ
అపై తెలిమబ్బుల ఆకాశం దిగువ రైల్వే
లైనూ క్వార్టర్సూ. నేను సరిగా వర్ణించలేనేమో!
పడమటి కిటికీలోంచి కన్పిస్తుంది ప్రకృతి
సుందర దృశ్యం. అప్పటప్పటి కనిపించేది
నాకు అప్రియమైన ఈ దృశ్యం.

''ఆడోళ్ళ సంవత్సర వేటీ! తాగినావేటి?''
అడుగుతున్నాడు అప్పిగాడు పకపకా నవ్వుతూ.
వాడు తాగి ఉన్నాడు కనుక గొంతు పేలి
పోతూంది.

విడిపోయిన జుట్టు ముడిపెట్టుకొని జడ
లోంచి నలిగి జారిపోయిన మల్లెపూదండ తీసి
దూరంగా విసిరి. ''ఏం పాపం చేసినాన్రో
దేవుడా!'' అని ముక్కుచీది కళ్ళు తుడుచు
కుంది మల్లి.

''సెప్పే. ఎదవ. ఎదవన్నరెదవ. ఆడోళ్ల
సంవత్సర వేటే.'' మళ్లి అడిగాడు అప్పిగాడు.

''ఇది ఆడోళ్ల సంవత్సరవంట అమ్మగోరు
సెప్పిన్రు.''

''ఐతే నిన్ను దేవత నాగ సూడాలంట!''
అని నవ్వి. ''పద పాకలోకి పద. నీపని సెబ
తాను'' మల్లి చెయ్యిపట్టుకున్నాడు అప్పిగాడు.
సంధ్య దాటి చీకట్లు ముసురుకుంటున్నాయ్.
వర్షంపడి అప్పుడే వెలసిందేమో ఇంకా ఆ
చలిగాలి వీస్తూనే ఉంది.

''ఒగ్గు. సెయ్యొగ్గు. ఎదవ పశువులాటోడివి
నీకేటి సెబితె అర్ధమవుతది. ఆడోళ్ల సంవత్సర
వంటె, మావూ మీ మొగళ్లతో సమానమయి
పోనామన్నమాట'' అంది మల్లి వాడిచేతులో
నలుగుతూన్న చెయ్యి విడిపించుకుంటూ.

విరగబడి నవ్వాడు అప్పిగాడు. ''బలె
ఎత్తిమొకవా! ఆడదెప్పుడన్నా మొగాడితో
సమానమయిపోతాదంటె! ఏటే ఒద్దు. నాతో
రిక్షా నాగు సూద్దాం'' తొడచరిచి అడిగాడు
అప్పిగాడు.

''రిచ్చా. ఎదవ గవర్నమెంటు నీకు రిక్షా
ఇచ్చి పెద్ద పొరపాటు సేసిందిరా. డబ్బులు
లేనన్ని రోజులు పల్లకలాంగుండే ఓడివి. ఈ
రిక్షా ఒచ్చాక తాగొచ్చి నా పానాలు తీస్తు
న్నవు.''

''బలె. మల్లి. గవర్నమెంటు నేదన్నా
అన్నావంటే కొట్లో ఎట్టెయ్యగల్రు జాగ్రత్త.
అది దొంగతనంసేసినా ఉత్తపున్నానికి మనిసిని
సంపేసినా పల్లకుండాలంతే. గోర్నమెంటు
నేం అనకూడదు. నాతో సమానమయిపోనావు
గదూ! రేపట్నించి రిచ్చా నాగు.''

''నువ్వు పాపిసన్ను సేద్దుర్గాని.''

''ఏటి పేల్తన్నవూ. నాను పాపిసన్ను
సేత్తనా. నన్ను గిన్నెలు కడగమంటావా!
బలె తొక్కాలిసేత్తానుండు. నీకేషుద్దిని కూత
నాకయి పోతన్నది'' దాని జడ పట్టుకున్నాడు
అప్పిగాడు.

''ఒగ్గారో ఎదవ సచ్చినోడా. నన్ను
సంపెయ్యకురో.''

''నన్ను తిరిగి తన్నసేవంటె. నాతో సమాన
మయిపోనన్నావు'' పళ్ళికిలించి నవ్వాడు అప్పి
గాడు.

కావిలిపాటి విజయలక్ష్మి

''దేవుడు మా ఆడోళ్ళని అన్నా ంం పేసేన్రా అప్పిగ. జొత్తొదులు సెబతాను.


''ఏటే. ఆ అన్యాయం!'' దాని త్తు ఒదిలి నడుముకు చేతులానించుకు ఆ గు తున్నాడు అప్పిగాడు. చీకట్లో మసగమ గా కమపిస్తున్నారు వాళ్ళు. అలా కిటికీ ంచి వాళ్ళ తగువు చూడటం, వినటం వ్యత కాదని తెలిసే చూస్తూంటాను. నాకు ల్లి అంటే ఆదొకరకమైన అభిమానం. అది మీ ఇంట్లోకి వచ్చిన నాలుగు సంవత్సరాల ంచి మా ఇంట్లో పనిచేస్తూంది. దాన్ని ాడు చంపేస్తాడేమో అని భయమేస్తూంటుంది కు. 'మీరి మారుమమవు జాతికదా మరొక వ వు పోకూడదా వీణ్ణి వదిలి,' అని చాల ర్లు అన్నాను మల్లితో. 'పొన్నెండమ్మ. ొక ఎదవ ఇంతకన్నా మంచోడవుతాడేటి! మా జాతిలో అంతా తాగేటోళ్ళే' అని నే సేది మల్లి.

మా ఇల్లే కాక మరో నాలుగిళ్ళలో పని చేస్తూంది మల్లి. నేను అడగకపోయినా దాని కాపురం సంగతి, తాను పనిచేసే వ ంటి సంగతులూ దానికి తెలసినదంతా. వేసు తుంటూ చెబుతుంది.

దాని పెళ్ళిసంగతి- ''ఎటోనండమ్మ రు. ఈడిఒల్లో పడిపోయినాను. ఎట్టగుండే ఓ ండి. నవ్వుతో మాట్లాడే ఓడు. ఇద్దరం కలిపి ూలి పన్లో కెళ్ళే ఓళ్లమండి. ఇశాపట్నంల ఇట్లు కట్టేకాడికి. అప్పుడప్పుడు పువ్వులు ిచ్చే ఓడు. ఏరికి తెలియకుండ సినిమాకెళ్ళే ్యం. అదే అడిగేడొరోజు మల్లి మనిద్దరం పెళ్ళి పేసుకుందాం అని. అమ్మగోరూ మీరు ిబితె నమ్మరుకాని నాకూ. నా మనసుకూ ొప్ప వాదవయిపోయిందండి అప్పిగోడు మ ంలం గాదు. బొత్తిగా మాదిగోడు. ఆడ ొడ్డు మాంసం, పందిమాంసం తింటాడు. న య్యి మూత్తెనె వాంతొస్తంది. అందుకని ందే పత్తెట్టినానండి, ఆ మాంసం నువ్వు తిన కూడదు, నన్ను ఒండమనకూడదూ అని. గంగిరెద్దులా బుర్రూపినాడండి. మ సిచ్చి పోడవి కులవన్నా ఒగ్గేసుకున్నానుగాని ఈణ్ణి ఒగ్గలేక పోనానండి. నా ఖర్మిలా ది'' అని వాపోయేది.

అప్పిగాడు అన్ని మాంసాలూ ాడు. మల్లి వండనంటె తంతాడు. అవ్వాళ మళ్ళీ వారిద్దరిమధ్యా ఘర్షణ. అప్పటప్పటి వారు

సైన్సు మాస్టారు :




విసుక్కుంటూ ఉంటారు. వారి తగువులూ తిట్లూ వింటూ 'ఛీ. ఛీ. ఏమిటీ న్యూసెన్సు' అని. 'అలా విసుక్కోపోతే అప్పిగాణ్ణి పిలిచి నాలుగు చీవాట్లెయ్యరాదూ' అంటాను నేను.

మల్లి చెప్పే మరొక ఇంటికథ- ''సుశీలమ్మ గోరికి మా గొప్ప ఓర్పండి. ఆ బాబు రాత్రేల ఎప్పుడూ ఇంటికే రారు. ముండనుంచుకున్నా రంట. పొద్దుట నానెల్లే ఏలకు మా గొప్ప పెద్దమనిషిలాగొత్తారు ఇంటికి. సుశీలమ్మగోరు ఏమీ అన్రండీ. కాఫీ గ్లాసొట్టికెళ్లి ఇత్తరు. నానైతేనా! అని పళ్ళు కొరికేది మల్లి. ఇది మాత్రం అటువంటి మగవాణ్ణి ఏం చెయ్య గలరు! వదిలెయ్యాలి. లేదూ అంటె అతని మోజుతీరేవరకూ, లేక బ్రతికి ఉన్నంత కాలం సర్దుకుపోవాలి.

ఇంకో ఇంటికథ- ''అనసూయమ్మగోరి మొగుడండీ, మా గొప్ప సుబ్బరమండి. ఆ యమ్మకి నెలలు నిండిపోయాయి. అయినా అతను సరుకోరండి అమ్మగోరు. సెబితే మీరు నమ్ముతారో నేదోగాని, కాళ్ళు కడుక్కుని తన కాళ్ళు తాను తుడుతుకోరండి, తువ్వాలందుకుని, ఆ బాబు కాళ్లు కడుక్కునే ఏలకి అనసూయమ్మ గోరు రడీగా ఉండాలండి. కాళ్ళు తుడిపించు కోవటం. తల దువ్వించుకోవటం. ఏటండి అంత ఇది. ఇయ్యాళ అమ్మగోరూ ఆయమ్మని సూస్తుంతె నాకు దుఃఖ ఒచ్చిసినాదండి. పులు సులో, ఉప్పు ఎయ్యటం మరిసిపోరంట. ఆ పులుసెట్టి ఆయమ్మ బుఱ్ఱరుద్ది అటుకెళ్లి పోనారంట. అంత కోపమేటండి? ఎంత మగో డయినా!'' అని ప్రశ్న. నాకు నవ్వొచ్చేది. దాని మొగుడుకి అస్సలు కోపం లేనట్లు.

మరో ఇంటికథ- ''జయమ్మగోరు విన్న సాయంత్రం ఆఫీసునుంచి వచ్చేసరికి ఆలిశ్యం అయిపోయిందంట. ఆ బాబు డాబ్ డూబ్ మని ఎగిరిపోనారండి. నాకు తెలకడుగుతానుగాని అమ్మగోరూ. ఆయమ్మా డబ్బు సంపాదిస్తా న్నారుగదా ఆ బాబుతో సరీగా. ఆ బాబుగోరికి శాకిరీ ఎందుకు సెయ్యాలి. ఆ బాబు ఎన్ని తిట్టినా ఎందుకూరుకోవాలి?'' అందొరోజు ఆవేశంగా. ''ఆవిడ్నే అడగలేక పోయావుటే'' అన్నాను నవ్వుతూ.

''ఏటనుకుంటారోనని అడగనేదండి. అయినా మీలాటి పెద్దింటోళ్ళ ఇసయం అడ క్కూడదు కదండి'' అంది. అడక్కూడదని తెలుసుకొని, ఒకరింటి సంగతులు ఇంకో ఇంటిదగ్గర చెప్పకూడదన్న విషయం ఖాతరు చెయ్యదది. ఎన్నిసార్లు అలా చెప్పగూడదని మందలించినా అలా చెబుతూనే ఉంటుంది. ఇహ లాభంలేదని మా ఇంటి విషయాలు దానికి తెలియకుండా జాగ్రత్త పడుతూంటాను.


మళ్లీ చిన్న తుంపర ప్రారంభమయింది. అయినాపాకలోకి వెళ్లదే అప్పిగాడు. ''ఇంట్లోకి పదర సెబతాను'' అంది మల్లి.

''చెప్పు. ఏటీ నీకు అన్నాయం. మీ ఆడోళ్ళకి అన్నాయం సేసేడు దేవుడు?''

''ఏటా? మీకున్న బలం మా కివ్వనేదుర. అదేగా నుంచేనా....''

''దేవుడికి తెల్సులేయే. ఆ బలం కూడా

సైన్సు మాస్టారు:




మీకిత్తే మిమ్మల్ని నొంగదియ్యడానికి వ తాను అవతార వెత్తాలని'' అని తానః మాటకు తానే నవ్వుతున్నాడు అప్పిగాడు.

''రారా పాకనోకి. తడిసిపోతన్నవు అంది మల్లి. ఆపై వారిమాటలు వినిపించలేద కిటికీలోంచి జల్లు ముఖాన్న కొట్టడంతో కిః తలుపులు మూసివేశాను.

* * *

మర్నాటి ఉదయం గిన్నెలు కడుగుతు ''అమ్మగోరు నిన్నసాయంత్రం మా అప్పిగో జులుం సూపినారండి. ఎదవ నా ఒల్లు పచ్చ సేసేసినాడు'' అంది మల్లి.

నాకు దాన్ని చూస్తుంటె జాలేసింది. ''రోజ వాడిచేత అరా దెబ్బలు తింటూ కాపుర చెయ్యకపోతే. నీ మానాన్న, నువ్వు బ్రత రాదటె'' అన్నాను. ''బతకనేకపోనుగా మొగుణ్ణి ఒగ్గిన మనిషి పతీ ఎదవకీ అలుసే అప్పుడందరూ సెయ్యేట్టుకు రమ్మంతరు బజారు బతుకయిపోతాది అమ్మగోరు. అని దేశాల్లో ఆడాళ్లెలా బతుకుతారో నాకు తెల్దుగాః అమ్మగోరు. మనదేశంలో మాజాతిలో ఒంటి బతకడం కష్టవండి. నీతిగ బతక నియ్యరండి ఎదవలు'' అంది మల్లి.

''అయితే నీ ఖర్మ'' అని ఊరుకున్నాను

మరొక రెండు నెలలు గడిచాయి. అప్పిః మల్లి పనిలోకి రాలేదు. తగినంత కారణం ఉంటేనేకాని పని మానెయ్యదు మల్లి. బారెడ పొద్దెక్కింది. అప్పటికి ఏ నాలుగైదుసార్లు చూశానో పడమటి కిటికీలోంచి మల్లి ఉ సిస్తూన్న పాకవైపు. మల్లికాదుకదా అప్పిగాడు కూడా కనుపించలేదు.

ఆ సాయంత్రం. తూలితూలిపోతూ పాక వైపు వెళుతూన్న అప్పిగాణ్ణి చూశాను. మల్లి ఎందుకు రాలేదో కనుక్కోవాలనే కుతూహ అంతో, మా ఆబ్బాయిని అప్పిగాణ్ణి పిల్చు రమ్మని పంపాను.

వచ్చి తలవంచి నిల్చున్నాడు. అప్పిగా మా వీధివాకిట్లో.

''అప్పీః మల్లి పనిలోకిరాలేదు. అస్సలివా కనుపించలేదు. వంట్లో బాగుండలేదాః'' అ గాను.

''ఏటి సెబుతానమ్మగోరు. నా నోరురావటం నేదు'' అన్నాడు అప్పిగాడు.

''ఏమిరాః ఏమయిందిః'' ఆతృతగా ప్రశ్నించాను.

''సచ్చిపోయినా బాగుండునండి''అన్నాడు వాడు.

''ఎవరు నువ్వాః అదాః''అన్నాను. నవ్వొచ్చింది నాకు. వాడు విచారం నటిస్తున్నాడో నిజంగా విచారిస్తున్నాడో అర్థంకావటంలేదు నాకు.

''అదేనండి. నన్నిలా దగాసేస్తదనుకో లేదండి.''

మల్లి దగా చేసిందాః అంటే, ఆలోచిస్తూ రెండు క్షణాలు మౌనంగా ఉండిపోయాను నేను. మల్లి అప్పిగాడు చెబుతున్నాడు. ''దాని మనసులో మాట దాగదు. అది సెప్పే ఉంటుందండి మీకు మాది 'పేమపెళ్ళని'' అని ఆగి మరికొంచెం తలవంచాడు.

''చెప్పిందిలే. దగా అంటె. మల్లి ఏమిటి చేసింది అప్పీః'' అడిగాను.

''నన్నొగ్గేసి ఎవడితోటో నెగిసిపోయుంటది'' అన్నాడు వాడు.

నాకు నమ్మకం తోచలేదు. మల్లి చాలా ఖచ్చితమైన నీతయిన వ్యక్తి. ''ఛీ. ఛీ. అలాంటిది కాదు మల్లి. నువ్వు దాన్ని ఏ హింసలుపెట్టి తరిమేశావో''అన్నాను. కొంచం కోపంగా అప్పిగాడివైపు చూస్తూ.

''నేదండి. మీ లచ్చివిశాప్రి. ఎందుకమ్మగోరూ. నేనూ మామూలు మనుసులలాటి ఓణ్ణయితే. అది బుద్ధిగానే ఉండును'' అన్నాడు చిందవందరగా రేగి బుట్టలా ఉన్న తల గోక్కుంటూ.

''అవును నువ్వు మామూలు మనిషివని ఎలా అనుకుంటానుః రోజూ సాయంత్రమవగానే నీ కేకలూ మల్లి ఏడుపూ వినిపిస్తూంటాయిగా'' అన్నాను.

'ఏటో ఆ సుక్కేసుకోపోతే, రిక్షా నాగి ఉంటానా, ఒల్లునొప్పులు తగ్గవు. తాగితే నాను ఓగుతాను. అంతేగా నమ్మగోరు. నాను చాలా మంచోణ్ణని పెద్దపెద్దోళ్ళంతా అంటరండి. ప్చ్. ఎందుకూ నాను మల్లికితగ్గ ఓణ్ణయితే దాన్నాటి ఓణ్ణయితే బాగుండును'' అన్నాడు.

దానికన్న వీడి అధిక్యత ఏమిటో నాకు అర్థంకాలేదు. ''మరొకడయితే దాన్నెప్పుడో ఒగ్గేసే ఓడండి. నాను సర్దుకూన్న ఓణ్ణయిపోయి. సర్దుకుపోతున్నానండి.''

ఆశ్చర్యంతో వాడిమాట విన్నాక నాకు నోటమాట రాలేదు. అప్పిగాడు చదువుకున్న వాడాః సర్దుకుపోతున్నాడాః వీడుదాన్ని చంపేసి కప్పెట్టేశాడేమోః నాకు అనుమానం వచ్చింది.

''అయితే మల్లి ఎప్పుడు వెళ్లిపోయిందంటావ్ః'' అడిగాను.

''రాత్రే నెగిసిపోయి ఉంటదండి''అన్నాడు వాడు.

''నువ్వు పోలీసు రిపోర్టివ్వలేదాః'' అడిగాను.

''ఎందుకండి. అళ్ళు నికార్సయిన ఓరేటండి. ఈ ఇసయం సెప్పినానంటె నాను రిక్షా ఈడ్చి సంపాదించిన డబ్బులు అళ్ళు గుంజేస్తారు. పోన్లెండమ్మా. నాకేటి నష్టం.

మొగోణ్ణి మరోదాన్ని తెచ్చుకుంటాను. ...కు ఎల్లకపోతాదా?''

ఎంతలో తెంచుకున్నాడు బంధం! ...ను బంధం కూడా. నాకుమాత్రం మల్లిని ఒ... ...రి చూడాలని గొప్ప తహతహగా ఉంది. ...క వాడితో మాట్లాడాల...పించలేదు? 'వె... ...' అని చెప్పి లోపలికి వచ్చేశాను.

మల్లి గురించే ఆలోచిస్తూ మంచ... ...ద పడుకున్నాను. స్త్రీ స్వాతంత్రం ... ...స్ఛ అంటారు. ఎక్కడుంది స్త్రీకి స్వే... ...ఛ స్వాతంత్రమూను? పాపం మల్లి. నెల... ...ఓ ముప్పై రూపాయలు సంపాదించేది. ... ...వ్య మధ్య కూలికి వెళ్ళేది. దానిదగ్గర డబ... ...బు కూడా లాక్కుని తాగి తిరిగేవాడు అప్పి... ...ను ఎన్నిసార్లో. మాటడింక మారడండి. నా... ...ర్మ వంది అని ఏడ్చేది మల్లి. తాను తన... ...ర్త వలన బాధలుపడుతూనే, సాటి ఆడవాళ్ళ... ...దే చిన్నచిన్న ఇబ్బందులకు విలవిలలాడేది. ...ఛీ ఏం ఆడబతుకు అమ్మగోరు! అనేది' ... ఆడోళ్లని పనిముట్లులా మనదేశపు మొ... ...శ్నే సూస్తారా? అన్నిదేశాల ఓరూ ఇంతేనా?' ...ని ప్రశ్నించేది.

''మనదేశపు స్త్రీని అన్ని దేశాలూ గౌర... ...స్తా యట. మనదేశంలో స్త్రీ ఇంకా ఏవో క... దేశాల స్త్రీ కన్నా చాలా సుఖంగా జీవిస్తు... ...ది మళ్ళీ. ఆ మధ్య ఏదో పేపర్లో చదివాను. ... బానిసగా ఇంకొకని కిష్టంగా చూసే దేశాలు... యట'' అన్నాను.

''అసలు మన ఆడాళ్లు పుట్టకపోతే ... ...శ్నేం వేస్తారమ్మగోరూ!'' ఓనాటి మల్లి ప్ర... దాని ప్రశ్నకి నాకు నవ్వొచ్చింది. ''ఆ... మగో ఒకజాతి పుట్టకపోతే సృష్టే ఆగి... తుంది. ఎందుకు పుట్టరు?'' అన్నాను నవ్వు... దాని పరిధిలో అది ఏదో ఆలోచిస్తూ ప్రశ్న... వేస్తూనే ఉండేది. ఎన్నో స్వతంత్ర భా... లుండేవి మల్లికి.

అవ్వాళేకాదు మరి నాలుగు రోజులవర... మల్లి ఏమయిపోయిందో అనే విచారం... నాకు అన్నం సయించలేదు. నిద్రపట్టలే... అప్పిగాడిమీద అలిగి ఎటన్నా ... పోయిందా? లేక ఆత్మహత్యకు పాల్పడిం... లేక అప్పిగాడన్నట్లు ఎవరితో అన్నా ... పోయిందా? దేనికీ సరియైన జవాబు తట్టక సతమతమయ్యేదాన్ని. అదీకాక మల్లి చేసే ఇంటిపనులూ నామీద పడటంతో విసుగ్గా చిరాగ్గా ఉండేది. అప్పిగాడిమీద కోపంవచ్చి వాణ్ణి నేను తిడుతూంటే పిల్లలు నవ్వేవారు.

* * *

మధ్యాహ్నం రెండు ఘంటలవేళ అలసటగా మంచంమీద నడుం వాల్చాను. నిద్రమగతలో జారిపోయాను. కల. 'అమ్మగోరూ గిన్నెలు పడెయ్యండి' అప్పి అరుస్తూంది. 'ఎక్కడికి పోయావే' నవ్వుతూ అడిగాను. 'మా...మ వెళిపోయానండమ్మగోరు. నా మొగుడికి ఎల ట్రిక్ ఆఫీసులో పనండి. ఇదిగో ఈ కోక కొన్నాడండి. ముక్కుపుడకా ఈ నెక్లెసూ ఆడెట్టినయ్యేనండి. అమ్మగోరూ ఇదిగో ...జు లేయించుకున్నాను. బాగున్నాయండి!' చేతులు రెండూ చాపిచూపిస్తూ అడుగుతూంది మల్లి.

తలనిండా పూలూ నైలెక్సు చీరా, చేతుల నిండా గాజులూ మెడలో తళతళా మెరిసే రాళ్ల నెక్లెసూ నిండు ముస్తాబులో ఉన్న మల్లి నవ్వుతూంది.

''మంచి పనిచేశావ్. అప్పిగాడికి తగిన శాస్తి. నీ దరిద్రం వదలిపోయింది!'' అంటు న్నాను.

'అమ్మా. అమ్మా' మా పెద్దమ్మాయి కుదిపి పిలుస్తూంది. తృళ్ళిపడి లేచి ''ఏం...సు! ఏమిటి!'' అడిగాను.

''అదిగో అటు చూడు. అప్పిగాడి పాక దగ్గర పోలీసులు. అప్పిగాడెటో పారిపోయా డట. పెద్దచెరువు నూతిలో మల్లి శవం దొరికిందట.''

ఆఁ అని లేచి విల్చుని మల్లి పాకవైపు చూశాను. అప్పిగాడు కనిపించలేదు కాని ఆ ఊర్లో తిరిగే రిక్షావాళ్ళు నలుగురైదుగురు కని పించారు.

వాళ్లనేవో ప్రశ్నలు వేస్తున్నారు పోలీ సులు.

ఒకతను బిగ్గరగా చెబుతున్నాడు. అప్పి గోడికి భార్యమీద సిన్న అనుమానం ఉండే దండి.

ఏమిటా అనుమానం? సబిన్స్పెక్టరు ప్రశ్న.

దాని బుద్ధి మంచిదికాదని, దాని కెవడితో సంబంధముందని.

వాడు అనుమానించే ఆ రెండవ వ్యక్తి ఎవరో నీకు తెల్సా? అంటే అప్పిగాడి భార్య ఎవరితో అక్రమ సంబంధం పెట్టుకుందో?

''రామ. రామ. అదలాటి పిల్లగాదండి.... నన్ను ఖాతరు సెయ్యటంలేదు. దానికెవడో ఉన్నాడు, అనే ఓడండి అప్పిగాడు. అదెవడి తోటి సంబంధం పెట్టుకుందో సెప్పలేదండి ఎదవ.

సర్లె. పద స్టేషనుకి అన్నాడు. అందరూ రోడ్డు వైపు నడిచారు. అప్పి పాక సోదా చెయ్యటం అయిపోయిందిలా ఉంది.

మల్లి ఆత్మహత్య చేసుకుందనేసరికి, నా కనుల్లో నీరూరింది. స్త్రీ స్వాతంత్రం. స్త్రీ సమాన హక్కులు. పురుషుడితో సమానంగా స్త్రీకి న్యాయం ఎక్కడుంది? ఎక్కడో కొంత మంది స్త్రీలు గౌరవింపబడినంత మాత్రాన్న సుఖంగా బ్రతుకుతూన్నంతమాత్రాన్న అందరు స్త్రీలూ అలా జీవిస్తున్నట్లేనా? నూటికి పది మంది విద్య నభ్యసిస్తే, భారతదేశం మొత్తం స్త్రీలు విద్యావంతులయినట్లేనా. కొందరు స్త్రీలు పురోగమించినంతమాత్రాన్న స్త్రీ జాతి పురోగ మించినట్లెలా అవుతుంది! పల్లెల్లో మారు మూలల్లో ఇంకా స్త్రీలు స్వేచ్ఛనూ, స్వాతం త్రాన్నే కాదు, వాక్ స్వాతంత్రానికి కూడా నోచుకోలేదు. మూఢాచారుల, సాంప్రదాయాల, పతివ్రతాధర్మాల, ఇనుపపాదాలక్రింద నలుగు తూనే వున్నారు.

'మహిళా సంవత్సరం అంటె ఏటండమ్మ గోరూ!' అని ఓనాడు మల్లి అడిగిన ప్రశ్న గుర్తుకువచ్చింది. దాని గొంతు ఇప్పటికీ నా చెవుల్లో గింగురుమంటూంది. మావారు అది అలా అడిగినప్పుడు అక్కడే ఉన్నారు. 'ఇది ఆడవాళ్ల సంవత్సరమే. మనని మగవాళ్ళు గౌరవంగా చూడాలి' అన్నాను నవ్వుతూ. మగవాడు (భర్త) వ్యభిచరిస్తే స్త్రీ అతన్ని సహిస్తుంది. కాని స్త్రీ (భార్య)పై అనుమానం వస్తే సహించలేడు పురుషుడు. ఒక్కో అప్పుడు రాక్షసుడవుతాడు. మల్లిమీద ఏదో అనుమానంతో దాన్ని హత్యచేసి ఉంటాడు అప్పిగాడు. తర్వాత అందరూ అనుకున్నదీ అంతే.

మహిళా సంవత్సరంలో వేనెరిగిన ఒక అమాయక మహిళ క్రూరంగా హత్యచెయ్య బడింది. బాధగా నిట్టూర్చాను. ★